# 19

# యాకోబు: అనుభవపూర్వకమైన క్రైస్తవ్యం

### శీర్షిక

యాకోబు పత్రిక దాని రచయిత పేరట పిలువబడింది, "దేవుని యొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడనైన యాకోబు" అని అతడు తన్నుగూర్చి చెప్పుకున్నాడు (1:1).

### పూర్వ చరిత్ర

యాకోబు "సాధారణమైన పత్రికగా" వర్గీకరించబడింది. (ఇదే మొదటి సాధారణమైన పత్రిక కావచ్చు. హెబ్రీయులకు ఎవరు వ్రాశారో అనేదానిమీద ఒకవేళ ఆధారపడు తుందేమో). "సాధారణమైన" అంటే పౌలుచేత వ్రాయబడలేదని, లేక ప్రత్యేకమైన వ్యక్తులకో లేక స్థానిక సంఘాలకో అడ్రస్ చేయబడలేదని అర్థం. పౌలు పత్రికలేమో వాటిని పొందినవారి పేర్లతోను, సాధారణ పత్రికలేమో వ్రాసినవారి పేర్లతోనూ పిలువబడ్డాయి.

రచయిత బాగుగా ఎరుగబడినవాడు, "యాకోబు" అని తన్ను పిలుచుకొంటే చాలినంత గుర్తింపుగలవాడైనట్టు గాను గోచరిస్తుంది. ఈ యాకోబు ఎవరో త్రోసివేసే పద్ధతిలో తీర్మానించుదాం. క్రొత్త నిబంధనలో కేవలం నలుగురు యాకోబులు మాత్రమే ప్రస్తావించబడ్డారు. వారిలో యిద్దరిని త్రోసివేయవచ్చు ఎందుకంటే వారు బాగుగా ఎరుకైనవారు కారు (లూకా 6:16; మార్కు 15:40). మూడవ యాకోబు అపొస్తలుడు. జెబెదయ కుమారుడు బాగుగా ఎరుకైనవాడే, కాని క్రీ.శ. 44కు ముందే అతడు హతసాక్షుల మరణాన్ని పొందాడు (అపొస్తలుల కార్యములు 12:2). దీనితో, ప్రభువు సహోదరుడైన యాకోబు (మరియ వారి తల్లి, కాని యోసేపు యాకోబుకు తండ్రి; దేవుడు యేసుకు తండ్రి; మత్తయి 13:55, 56 చూడు).

మొదట్లో యాకోబు యేసునందు విశ్వాసముంచలేదు (యోహాను 7:3-5), అయితే ఒక పునరుత్థాన ప్రత్యక్షతలో (1 కొరింథీయులకు 15:7) అతడు తన జీవితాన్ని మార్చుకున్నాడు. యెరూషలేము సంఘములో అతడు ఖ్యాతికెక్కినవాడయ్యాడు (అపొస్తలుల కార్యములు 1:13, 14; 12:17; 15:13నుండి.; 21:18; గలతీయులకు 1:19; 2:9). అతని న్యాయ ప్రవర్తనను బట్టి నిష్పాపట్యాన్ని బట్టి "the Just" అని అతడు పిలువబడ్డాడు. తాను మానక మోకరించి ప్రార్థించడంవలన అతని మోకాళ్లు ఒంటె కాళ్లవలె కాయలుకాసి పోయాయని చెప్తుతారు. కడకు, యూదులలో ధనికులును, లంచగొండులునైన నాయకుల ఉగ్రతకు అతడు గురయ్యాడు. అతడు ధర్మశాస్త్రాన్ని

మీరుతున్నాడనే సాకుతో అతనిని దేవాలయంలోనుండి నెట్టివేసి, రాళ్లతో కొట్టారు, అతని ప్రాణాన్ని దుడ్డు కర్రతో ఎత్తివేశారు. తనను హత్య చేసేవారి విషయమై తన పెదవుల మీద ప్రార్థనతో అతడు మరణించాడు.

ఈ యాకోబు ప్రభువు యొక్క సహోదరుడైయున్నట్టయితే, దీని యొక్క రచనా కాలము, స్థలము, పరిస్థితులను గూర్చి యిది మనకు కొంతవరకు తెలుపుతుంది. ఇది వ్రాయబడిన స్థలము యెరూషలేము కావచ్చు. క్రీ.శ. 44, జెబెదయ కుమారుడైన యాకోబు మరణానంతరం యితడు ప్రాముఖ్యతకు వచ్చిన కాలం మరియు క్రీ.శ. 62లో అతడు చనిపోడానికి మధ్య కాలంలో ఈ ఉత్తరం వ్రాయబడియుంటుంది. (దీని అర్థం క్రొత్త నిబంధన రచనలన్నిటిలో యాకోబు పత్రిక ముందు వ్రాయబడియుంటుందని.) అది ప్రధాన యాజకుడైన అననీయయు రోమా అధిపతియైయుండిన ఫేలిక్స్ అణచివేస్తున్న కాలంలో, కరవు ఆ ప్రాంతాన్ని దారిద్ర్యతకు తెచ్చే కాలమై ఉండొచ్చు (అపొస్తలుల కార్యములు 11:27నుండి.).

ఈ పత్రిక "అన్య దేశములయందు చెదరియున్న పండ్రెండు గోత్రములవారికి" వ్రాయబడింది (1:1). "పండ్రెండు గోత్రములనే" ప్రయోగం యూదులైనవారికందరికి సూచిస్తుంది (అపొస్తలుల కార్యములు 26:6, 7); అనేక అణచివేతలచేత యూదులు సంవత్సరాల తరబడి చెదరిపోయి ఉన్నారు. అయినా, యాకోబు యూదులందరిని ఉద్దేశించలేదు. తన పాఠకులు "సహోదరులని," "మహిమా స్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసవిషయములో మోమాటముగలవారై" ఉన్నట్టు అతడు సూచించాడు (2:1). ఈ వాస్తవం, దీనితో రచన అంతటిలో యూదా మత సంబంధమైన పద ప్రయోగాలు (1:1; 2:2, 11, 21, 25; 5:17), హింసనుబట్టి చెదరిపోయిన యూదుల్లోనుండి క్రైస్తవులైనవారికి వ్రాయబడియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 8:1నుండి.).

ఈ చిన్న రచన అనుభవపూర్వకమైన క్రైస్తవ్యం అనేదాని మీద శక్తివంతమైనదైయుంది. "క్రైస్తవుల సామెతల గ్రంథమని" యిది పిలువబడింది ఎందుకంటె, యిది ఒక అంశంనుండి మరొక అంశానికి త్వరితంగా వెళ్లుతుంది. సాహిత్యపు ఉపాయంవలన యిది ఎడతెగని స్థితిని సంక్రమింపజేసికొంది.

**అవుట్‌లైన్**

వందన వచనం (1:1).

I. నిజ విశ్వాసము శ్రమల ద్వారా బలపరచబడుతుంది (1:2–18).

II. నిజ విశ్వాసము వ్యక్తపరచబడుతుంది (1:19–27).

III. నిజ విశ్వాసము పక్షపాతం లేకుండ ఉంటుంది (2:1–13).

IV. నిజ విశ్వాసము చురుకుగా పని చేస్తుంది (2:14–26).

V. నిజ విశ్వాసము నాలుకను వశపరచుకొంటుంది (3:1–12).

VI. జ్ఞానం పైనుండి వస్తుందని నిజ విశ్వాసం ఎరుగుతూ ఉంటుంది (3:13–18).

VII. నిజ విశ్వాసం లౌకికాన్ని, కలహమును దూరం చేస్తుంది (4:1–12).

VIII. నిజ విశ్వాసం ఎల్లవేళల దేవుని చిత్తాన్ని ఆలోచిస్తూ ఉంటుంది (4:13–17).

IX. నిజ విశ్వాసం ధనం యొక్క అపాయంనుండి తొలిగి – ఓర్పును సంపాదించుకొంటుంది (5:7–12).

X. నిజ విశ్వాసం ప్రార్థనాశక్తిని ఎరుగుతుంది (5:13–18).

XI. నిజ విశ్వాసం నశించినవారిపట్ల అక్కర కలిగియుంటుంది (5:19, 20).

**యాకోబు వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

యాకోబు ప్రభువైన యేసు తల్లికి కుమారుడైనా, అతడు "ప్రభువైన యేసుక్రీస్తు దాసుడునై" ఉన్నట్టు సూచించుకుంటాడు (1:1). అది వినయాన్ని వ్యక్తపరచడమై యుండవచ్చు లేదా భౌతికమైన బాంధవ్యంకంటె ఆత్మ సంబంధమైన బాంధవ్యం అతి ప్రాముఖ్యమయ్యిందనే క్రీస్తు ప్రభువు వారి ప్రతిపాదనను ప్రతిఫలింపజేసియుండవచ్చు (మార్కు 3:31–35).

కొండమీద ప్రసంగానికిని యాకోబు పత్రికకును మధ్య అనేక సమాంతరాలు ఉన్నాయి (1:2 మరియు మత్తయి 5:10–12; 1:5 మరియు మత్తయి 7:7–12; 1:19, 20 మరియు మత్తయి 5:22; 1:22 మరియు మత్తయి 7:24–27 పోల్చి చూడు).

"విశ్వాసంవలన మాత్రమే రక్షణ" (మత ప్రపంచంలో) జనుల సిద్ధాంతం. "Faith only" అనే పదం KJV 2:24 మాత్రమే ఉపయోగింపబడింది. అది ఉపయోగింపబడిన తీరు గుర్తించితే సమస్య లేకుండాపోతుంది – "*Not* by faith only."

మాటి మాటికి తిరిగి వచ్చి యాకోబులో సూచింపబడిన చర్చనీయాంశం "నాలుక" 1:26; 3:1–12; 4:11, 12; 5:12. మన నాలుకను వశపరచుకొనడం మనం పడే తంటాలలో అతి కష్టమైన పెనుగులాటయై ఉంది!

## ఆత్మను మరణమునుండి రక్షించుట
## (యాకోబు 5:19, 20)

అది భౌతికంగానేగాని, ఆత్మ సంబంధంగానేగాని రోగుల కొరకైన అక్కర కలిగి యుండాలని యాకోబు అంటాడు (5:15, 16). ఈ రచనలోని చివరి రెండు అధ్యాయాలలో, అతని ప్రాథమికమైన అక్కర ఆత్మ *సంబంధమైన* రోగులకొరకు. ఈ ప్రాముఖ్యమైన పాఠాలను పరిశీలించుదాం.

I. దేవుని బిడ్డ తప్పిపోయే అవకాశముంది.
   A. ఏదో యొక రోజు దేవుని బిడ్డ పాపం చేసి తప్పిపోయే అవకాశముంది. ఈలాటి తత్వం అటు పాత, యిటు క్రొత్త నిబంధనల ఉపదేశానికి విరుద్ధమైనది (1 దిన వృత్తాంతములు 28:9; 1 కొరింథీయులకు 9:27; 10:12; గలతీయులకు 5:4; హెబ్రీయులకు 10:26). 5:19, 20 కంటె ఈ పాయింటు మీద ఎక్కువ శక్తివంతమైన లేఖన భాగం ఏదీ లేదు.
      1. ఆలోచనలో ఉన్న వ్యక్తి దూరస్థుడైన పాపి కాదు, క్రీస్తులో ఉన్న దోషియైన సహోదరుడు "సహోదరులారా, మీలో ఎవడైనను ... ."
      2. ఇక్కడ "err" అనే గ్రీకు పదము యొక్క తర్జుమా "సత్యమునుండి తొలిగిపోయినప్పుడు, సంచరిస్తున్నప్పుడు," అది కొండ శిఖరం మీదనో లేక మార్గంనుండి దూరంగానో. వారు తొలిగిపోయింది "సత్యంనుండి" (యోహాను 8:32; 17:17; 1 పేతురు 2:22).
      3. అతని తిరిగి రప్పించకపోయినట్టయితే, అతని అంతం "మరణం," ఆత్మ సంబంధమైన మరణం (యెషయా 59:1, 2; 1 తిమోతి 5:6; ప్రకటన 20:15)!
   B. మనం సత్యాన్ని పూర్తిగా అభినందించినట్టయితే, ఇది సంభవించకుండ ఉండడానికి బహుగా ప్రయాసపడతాం!
      1. మనం వారికి బాప్తిస్మం యిచ్చిన తరువాత ఉపదేశిస్తునే ఉంటాం (మత్తయి 28:19, 20).
      2. త్రోవ తప్పినవారిని తిరిగి తోడుకొని రావడానికి మనం చేయగలిగిందంతా చేస్తాం!

II. తొలిగిపోయిన దేవుని బిడ్డను తిరిగి తెచ్చేది సాధ్యమే.
   A. ఈ వచనాలలో బలంగా నెట్టేది వ్యతిరేకత కాదు. కాని అనుకూలమయ్యిందే. దేవుని బిడ్డ నశించిపోతాడని నొక్కి చెప్పలేదు, నిరీక్షణ ఉంది అని చెప్తుతుంది: "మీలో ఎవడైనను సత్యమునుండి తొలిగిపోయినప్పుడు, మరియొకడు అతనిని సత్యమునకు

మళ్లించినయెడల మరణమునుండి ఒక ఆత్మను రక్షించి ..." (19, 20 వచనాలు).

B. అపనమ్మకస్థుడైన ప్రతి పాపిని పునరుద్ధరించగలమని కాదు, గాని ప్రేమయు, అక్కరయు మనం కనుపరచితే అనేకులు మార్చుకోవచ్చు. "అనేక పాపములను కప్పివేయును" అనే ప్రయోగం సామెతలు 10:12నుండి తీసినట్టుంది: "ప్రేమ దోషములన్నిటిని కప్పును."
   1. అతనియందు వ్యక్తిగతమైన శ్రద్ధ కలిగియున్నట్టు కనుపరచు. అతని జీవితంలో జోక్యం పుచ్చుకో.
   2. ఆత్మ సంబంధమైన అవసరతలను గూర్చి అతనితో మాట్లాడు (2 తిమోతి 4:2; హెబ్రీయులకు 10:24). ప్రేమ ప్రేమింపబడేవానికి అతి శ్రేష్ఠమైనదాన్ని కోరుతుంది. నా సహోదరుడు నశించిపోయే అపాయంలో ఉండగా, దాన్ని గూర్చి నేను అతనితో మాట్లాడకుంటే, నేను అతని ప్రేమించువాడను కాను. కొందరు కేవలం ప్రోత్సహింపబడవలసిన అవసరతలో ఉంటారు; యితరులకు ఎక్కువ ఉపదేశం అవసరమై ఉంటుంది (హెబ్రీయులకు 5:12).
   3. అతని కొరకు ప్రార్థించు (5:15, 16) – అతని కొరకు నీవు ప్రార్థిస్తున్నట్టు అతనిని తెలిసికోనిమ్ము.

III. త్రోవ తప్పిన దేవుని బిడ్డను పునరుద్ధరించవలసినది మన భాధ్యత.

A. "సహోదరులారా, మీలో ఎవడైనను ..." తిరిగి తేవలసినది దేవుని బిడ్డను (గలతీయులకు 6:1నుండి.), అపనమ్మకస్థునికి కూడ బాధ్యత ఉంది. మనలో ప్రతివాడు తన్ను గూర్చి లెక్క చెప్పవలసియుంటుంది. అయినా, నమ్మకస్థులైనవారు తప్పిపోయిన వారిని తెచ్చే బాధ్యత పెట్టబడ్డవారైయున్నారు.

B. తొలిగిపోయినవానిని మనం ఎందుకు పునరుద్ధరించాలో అనేక కారణాలున్నాయి.
   1. అతడు మన సహోదరుడు. అతని కొరకు క్రీస్తు చనిపోయాడు.
   2. "మీలో ఎవడైనను సత్యమునుండి తొలిగిపోయినప్పుడు" మనం అపనమ్మకస్థులుగా అయ్యే అవకాశముంది (1 కొరింథీయులకు 10:12 చూడు). నీవు త్రోవ తప్పిపోతే ఎవడైనా నీ యెడల అక్కర చూపాలని నీవు కోరతావా? (మత్తయి 7:12 చూడు.)
   3. దేవుడు మన అనేక పాపములను కప్పియున్నాడు. ఆలాటిది మన సహోదరునికి మనం కోరతాం.
   4. దోషము విరుద్ధమైన ప్రభావం కలిగియుండవచ్చు.
   5. సహోదరుని తిరిగి యింటికి చేర్చడంలో ఆనందం ఉంది.

6. అతడు రక్షించబడ్డాడో, నశించాడో మన ప్రయాస తీర్మానించనగును.
   ఎ. ఒకని పాపములు కప్పబడి, క్షమించబడడం ఎంత దీవెనో (కీర్తన 85:2; నెహెమ్యా 4:5 చూడు)!
   బి. మన పాపములు క్రీస్తు రక్తముచేత కప్పబడతాయి (1 యోహాను 1:7, 9).
7. మన సొంత రక్షణలో నశించినవారిపట్ల మన స్వభావం ప్రముఖ పాత్ర వహిస్తుంది! లూకా 15లోని "పెద్ద అన్నవలె" ఉండకుండ దేవుడు మనకు సహాయం చేస్తాడు. తప్పిపోయిన మన సహోదరులను, మనలను మనము రక్షించుకొందాం (1 తిమోతి 4:16).

ముగింపు

యాకోబు తన ఉత్తరాన్ని వందన వచనం గాని, దీవెనను గాని, ప్రామాణిక ముగింపులు కాని, లేక వీడ్కోలులుగాని లేకుండానే ముగిస్తున్నాడు. అంతంవరకు యాకోబు అనుభవ పూర్వకంగాను, సంబంధం కలిగినట్టుగాను, సవాలుగాను ఉంచాడు. అతని మాటలు మన హృదయానికి తీసికొందాం!